గ్రామాల్లో అర్హులందరికీ పక్కా ఇళ్లు



నూతనకల్‌లో ఇందిరమ్మ ఇళ్ల యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



అర్వపల్లి : సర్వేను పరిశీలిస్తున్న గృహ నిర్మాణ శాఖ జిల్లా ఈఈ విజయ్‌సింగ్, అధికారులు

నూతనకల్ : గ్రామాల్లో అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వేను పరిశీలించి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ యాప్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ సునీత, ఆర్‌ఐ హసన్, కట్టా మల్లారెడ్డి, గుగులోతు కృష్ణ, వల్లపు రమేష్, నకిరేకంటి మధు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

మద్దిరాల : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఆదేశానుసారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, ఏపీఓ, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తహసీల్దార్ లాలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మొదట దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో నిర్వహించే ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజీవయ్య, ఏఓ అనిల్‌కుమార్, హౌసింగ్ బోర్డు ఏఈలు రాంబాబు, వెంకట్రాంరెడ్డి, ఏపీఎం అజయ్‌నాయక్, ఏపీఓ రవి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గురువారం తహసీల్దార్ వి.బ్రహ్మయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. సర్వే వివరాలను ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను తహసీల్దార్ అమీన్‌సింగ్ శుక్రవారం గోరెంట్ల గ్రామంలో పరిశీలించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శుక్రవారం గృహనిర్మాణశాఖ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్‌సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వే వివరాలను ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఏమైనా ప్రత్యేక సమస్యలు ఉన్న ఇళ్ల వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. సర్వేలో తప్పులు దొర్లకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ గోపి, వర్క్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్లా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జీడి వీరస్వామి, గుడిపల్లి వెంకట్‌రెడ్డి, ఎన్యుమరేటర్లు సుధీర్‌రెడ్డి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్యుమరేటర్లకు సహకరించాలి

ఇందిరమ్మ ఇళ్ల సర్వే సందర్భంగా ఎన్యుమరేటర్లకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీల సభ్యులు సహకరించాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కోరారు. శుక్రవారం అన్ని గ్రామాల ఇందిరమ్మ ఇళ్ల కమిటీల సభ్యులతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ టి.గోపి, ఎంఈఓ బి.బాలునాయక్, సీనియర్ అసిస్టెంట్ నర్సింహరాజు, ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే కొనసాగుతోంది. శుక్రవారం ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి, ఎంపీఓ టి.గోపి వివిధ గ్రామాల్లో పర్యటించి సర్వేను పరిశీలించారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో వివరాలను నమోదుచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి డి.నవీన్‌రెడ్డి, సాయిని యాగానందం తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలి

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి



పూజలు చేస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలని, భక్తిశ్రద్ధలతో చేసే స్వాముల దీక్షలు ఫలించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీధర్మశాస్త సేవా సమితి సన్నధిలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట సర్వమతాల ఐక్యతకు నిలయమన్నారు. మరింత ఐక్యతను చాటుతూ భవిష్యత్తు తరాలకు ఆదర్శనంగా నిలుద్దామని తెలిపారు. ఈ సందర్భంగా అర్చకులు, స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి అన్నప్రసాదాలు అరగింపుచేసి మాలధారణ స్వాములకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రాచకొండ దేవయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, బూర బాలసైదులుగౌడ్, శ్రీ ధర్మశాస్త అన్నదాన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు ఓరుగంటికి నివాళి



ఓరుగంటి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్

తుంగతుర్తి : తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఓరుగంటి సత్యనారాయణ ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాల్ నిర్వహించిన ఓరుగంటి సత్యనారాయణ సంతాప సభలో పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, నిమ్మల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జీడి భిక్షం, గుడిపూడి వెంకటేశ్వర్‌రావు, గుండగాని రాములు, బండారు రాజా, సంతోష్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఓరుగంటి పోరాటం మరువలేనిది

తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఓరుగంటి సత్యనారాయణ పోరాటం మరువలేనిదని తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాల్ నిర్వహించిన ఓరుగంటి సత్యనారాయణ సంతాప సభలో పాల్గొని, ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్ రావు, సుంకరి జనార్దన్, దొంగరి గోవర్ధన్, దాయం ఝాన్సీరాజిరెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

ప్రజల మనిషి ఓరుగంటి

ప్రజల మనిషిగా ఓరుగంటి సత్యనారాయణ పేరు సంపాదించారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాల్ నిర్వహించిన ఓరుగంటి సత్యనారాయణ సంతాప సభలో పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో సంకినేని గోవర్ధన్‌రావు, బీజేపీ నాయకులు సంకినేని రవీందర్‌రావు, మల్లేపాక సాయిబాబు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమగ్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

● తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



నూతనకల్ : సహకార బ్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్ : రైతులకు అన్ని రకాల సేవలను అందిస్తూ సమగ్రాభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రాథమిక సహకార పరపతి సంఘం బ్యాంకు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించడంతోపాటు ప్రభుత్వం కొనుగోలు చేసిన పంటలను నిల్వ చేయడం కోసం గోదాములను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. రూ.80లక్షల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన చిదుముళ్ల మాధవరెడ్డి తన తాత మాజీ సర్పంచ్ చిదుముళ్ల బాల్‌రెడ్డి జ్ఞాపకార్థం 7గుంటల స్థలాన్ని అందించడం అభినందనీయమని అన్నారు. స్థల దాతను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, కందాల దామోదర్‌రెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, తాడూరి లింగయ్య, సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, గుడిపాటి సైదులు, చింతకుంట్ల వెంకన్న, పన్నాల మల్లారెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, బత్తుల నాగమల్లు, చురుకంటి చంద్రారెడ్డి, కట్టా మల్లారెడ్డి, గుగులోతు కృష్ణ, బంటు బద్రి, సీఈఓ సమ్మెట వెంకన్న, సహకార సంఘం డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నాగారం : మండల కేంద్రానికి చెందిన సీలోజు లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ శుక్రవారం మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, కడియం పరమేశ్వర్, కన్నెబోయిన వెంకటభిక్షం, మంగదుడ్ల దశరథ, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

సూర్యాపేట : పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు సూర్యాపేట తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అభిమానులు, పద్మశాలీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంఘం అధ్యక్షుడు మిట్టకోళ్ల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వీరయ్య, శ్రీనివాస్, ప్రభాకర్, వెంకటేష్, రమణ, నాగేష్, హేమలత, సతీష్, ఉపేందర్, రవి, రెబ్బ రాము, రాజశేఖర్, వెంకటనారాయణ, సతీష్, శ్రీనివాస్, ఉపేందర్, సంపత్, రమేష్ పాల్గొన్నారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్ల వేతనాలు పెంచాలి



మద్దిరాల కేజీబీవీలో నిరసన తెలుపుతున్న గంటా నాగయ్య, నాన్ టీచింగ్ వర్కర్లు

మద్దిరాల : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్ల వేతనాలు పెంచాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో నాన్ టీచింగ్ వర్కర్లతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేజీబీవీలలో నాన్ టీచింగ్ వర్కర్ల వేతనాలను రూ.26వేలకు పెంచాలని అన్నారు. వారికి పనికి తగిన వేతనం అందక నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు నాగెల్లి రాంనర్సయ్య, వర్కర్ల ఉమా, మంజుల, భవాని, సుజాత పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు జగదీష్ రెడ్డి పరామర్శ

సూర్యాపేట : బాలెంల గ్రామానికి చెందిన కటికం నర్సమ్మ, సట్టు నర్సయ్యలు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. శుక్రవారం మృతుల కుటుంబాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాసరెడ్డి, మామిడి తిరుమలేష్, సంతోష్, రాఘవరెడ్డి, యల్లయ్య, శేఖర్ సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన సీలోజు లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శుక్రవారం మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, కూరం వెంకన్న, చిప్పలపల్లి చిరంజీవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు మండల ఏఈ మల్లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతు వల్ల మండల పరిధిలోని బి.చందుపట్ల, పాశ్యానాయక్ తండా, పాండ్యానాయక్‌తండా, వట్టిఖమ్మంపహాడ్, లక్ష్మణ్‌నాయక్ తండా, తిమ్మాపురం గ్రామాలతోపాటు, వ్యవసాయ మోటార్లకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. అదే విధంగా బీబీ గూడెం, వాల్యతండా, మంగళితండా, మున్యానాయక్ తండా గ్రామాల్లో మధ్యాహ్నం 1 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

'నవోదయ' కాసర్లపహాడ్‌లో ఏర్పాటుచేయాలి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ గ్రామంలో ఉన్న 7ఎకరాల ప్రభుత్వ స్థలంలో నవోదయ విద్యాలయం ఏర్పాటుచేయాలని ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జాజిరెడ్డిగూడెం మండలంలో మోడల్ పాఠశాల కానీ, గురుకుల విద్యాలయాలు కానీ ఏ ఒక్కటి లేవని చెప్పారు. రెండు జాతీయ రహదారులపై ప్రజలకు సౌకర్యంగా ఉన్న ప్రాంతంలో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటుచేయాలని కోరారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన



కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

మద్దిరాల : మండల పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలను వేగవంతం చేయాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. దాదాపు అన్ని గ్రామాల్లో కొనుగోళ్లు చివరి దశలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

కంపెనీ అనుమతులు రద్దుచేయాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు

భానుపురి : మోతె మండలం రావిపహాడ్ గ్రామంలో నిర్మించే ఇథనాల్ కంపెనీ పర్మిషన్ రద్దు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇథనాల్ కంపెనీతో నీరు, గాలి కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఆహార ఉత్పత్తుల కొరత ఏర్పడుతుందని, కలుషితమైన నీటి కారణంగా పంట పొలాలు దెబ్బ తింటాయని, ప్రజలు అనారోగ్యం బారిన పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు దంతాల రాంబాబు, వరికుప్పల వెంకన్న, చామకూరి నర్సయ్య, వెంకట్‌యాదవ్, బాలస్వామి, కునుకుంట్ల సైదులు, పోలెబోయిన కిరణ్, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, పోరెండ్ల దశరథ, బొల్లె వెంకన్న, నజీర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలకు గురికావొద్దు



మాట్లాడుతున్న షీ టీం ఎస్ఐ నీలిమ

సూర్యాపేటటౌన్ : విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసాలకు గురి కావొద్దని షీ టీం ఎస్ఐ నీలిమ అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలలో షీటీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నంబర్ 8712686056కు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని చెప్పారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దని సూచించారు. యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం పోలీసు కళా బృందం సభ్యులు సాంస్కృతిక పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సునీల, షీ టీమ్స్ ఏఎస్ఐ సాలయ్య, హెడ్ కానిస్టేబుల్ మేగ్యనాయక్, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపి, క్రిష్ణ, చారి తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీల సమస్యలు పరిష్కరించాలి



పోలీస్ స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న ఆర్పీలు

సూర్యాపేటటౌన్ : మున్సిపాలిటీలోని పేదరిక నిర్మూలన సంస్థలో ప్రముఖ భూమిక పోషించే మెప్మా రిసోర్స్ పర్సన్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మెప్మా ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు అన్నపర్తి రాణి అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌కు వెళ్తున్నామనే అనుమానంతో శుక్రవారం తమను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదన్నారు. ఈ మేరకు ఆర్పీలు నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి సర్వేను ఆర్పీలు నిర్వహిస్తున్నారని, ప్రతి కార్యక్రమంలో తాము పాలు పంచుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ఆర్పీలను గుర్తించి కనీస వేతనం రూ.18000 ఇవ్వడంతోపాటు నెల నెలా వేతనాలు అందజేయాలని కోరారు. అలాగే హెల్త్ కార్డు, ఇన్సూరెన్స్ సౌకర్యంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోలా మంగ, ఉపాధ్యక్షులు గోనె విజయమ్మ, సాయిని పద్మావతి, రాజేశ్వరి, కప్పల పద్మ, నూర్జహాన్, రేణుక, నాగేశ్వరి, సంధ్యారాణి, జానకి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లడం అమానుషం



ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేటటౌన్ : లగచర్ల గిరిజన రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లడం అమానుషమని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. నాటి సీఎం కేసీఆర్ రైతును రాజుగా చూస్తే, నేడు రేవంత్ రెడ్డి రైతును ఉగ్రవాదిగా చూస్తున్నాడని విమర్శించారు. మా భూములు ఇవ్వమన్న గిరిజన రైతులపై కేసులు నమోదు చేసి రెండు మూడు నెలలుగా చిత్రహింసలు పెట్టడం దుర్మార్గమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ గిరిజన రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ జీడి భిక్షం, సవరల సత్యనారాయణ, బూర బాల సైదులు, తూడి నరసింహారావు, చంద్రారెడ్డి, లవకుశ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఏఈఈలు బాధ్యతల స్వీకరణ

అర్వపల్లి : జిల్లాలోని నీటి పారుదలశాఖ తిరుమలగిరి డివిజన్–2కు నూతనంగా 9మంది ఏఈఈలు నియమితులయ్యారు. వీరిలో తుంగతుర్తి మండలానికి డి. కళ్యాణ్‌నాయక్, అంబటి హరీష్, బత్తిని సతీష్, అడ్డగూడూరు మండలానికి బండి విక్రం, నాగారం మండలానికి బి. నవీన్‌రెడ్డి, వాడపల్లి హారిక, మద్దిరాల మండలానికి ఆర్. శ్రావణి, నూతనకల్ మండలానికి బొడ్డు మహేంద్ర, మండల శివ నియమితులయ్యారు. ఆయా మండలాల్లో శుక్రవారం వారు బాధ్యతలు స్వీకరించారు.

అంటువ్యాధులతో విద్యార్థులకు ఇబ్బందులు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులు గజ్జి, తామర వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థినికి పదిరోజుల కింద గజ్జి, తామర సోకింది. అయితే పాఠశాలలో ఉన్న ఏఎన్ఎం ఆ విద్యార్థినికి మందులు ఇచ్చింది. అయినా తగ్గకపోవడంతో విద్యార్థిని తీవ్ర అనారోగ్యానికి గురైంది. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ తల్లిదండ్రులకు ఫోన్ చేసి విద్యార్థిని తీసుకెళ్లాల్సిందిగా చెప్పింది. వెంటనే తల్లిదండ్రులు వచ్చి విద్యార్థిని తీసుకెళ్లారు. గురుకులంలో విద్యార్థులు వాడుతున్న కలుషిత నీరే దీనికి కారణమని, గురుకులాల్లో అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులు వాడే నీటిలో బ్లీచింగ్ కలిపి శుద్ధి చేయాలని కోరుతున్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

మద్దిరాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శుక్రవారం జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి తండు వెంకటనారాయణ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఆయన క్రీడాకారుల వివరాలను తెలియజేశారు.

ఘనంగా హనుమద్వ్రతం

అర్వపల్లి : తిమ్మాపురం సూర్యక్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్ దేవాలయంలో శుక్రవారం హనుమద్వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు గుండా శ్రీనివాసులు గుప్త, గణపురం నరేష్, గుండా హరినాథ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను విస్మరించిన ప్రభుత్వం

● బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

చివ్వెంల : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌ల సమావేశంలో మాట్లాడారు. పోలింగ్ బూత్‌స్థాయిలో సభ్యత్వాల నమోదుకు కృషి చేసిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నుంచి బూత్ కమిటీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. తర్వాత మండల కమిటీ, జిల్లా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన బీజేపీ పోరాడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగురామ్ నామోజీ, జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, మర్రి మోహన్ రెడ్డి, కర్నాటి కిషన్, ఎండీ అబీబ్ పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

మద్దిరాల : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని మండల వైద్యాధికారి నిమ్మల అమూల్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ప్రతి వారంలో శుక్రవారం గర్భిణులకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు వ్యాయామం చేయాలని అన్నారు. 102 అంబులెన్స్ ద్వారా ఆశవర్కర్లు పూర్తి సహాయ, సహకారాలను అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ నిఖిల, ఏఎన్ఎంలు పల్లవి, సరిత, ఉమ, హెల్త్ అసిస్టెంట్ బూర, ల్యాబ్ టెక్నీషియన్ ఉషారాణి, యాదగిరి, గర్భిణులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తిరపతమ్మ ఉత్సవాలు



దిర్శనపల్లిలో బోనాలతో తరలివెళ్తున్న మహిళలు

నూతనకల్ : మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో తిరపతమ్మ తల్లి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మహిళలు జల బిందెలు, బోనాలతో తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

16 నుంచి ధనుర్మాస వేడుకలు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి ఆలయంలో ఈ నెల 16 నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ అర్చకుడు కాటూరి రామాచార్యులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ధనుర్మాస ఉత్సవాలను గోదాదేవి అమ్మవారు రచించిన 30 పాశురములను (పాటలను) పఠిస్తూ భజన సంకీర్తనలతో ఆండాళ్ గోష్టి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి –10న ముక్కోటి ఏకాదశి, 11న కుడార్హై, 13న గోదాదేవి కల్యాణం వేడుకలు ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

విద్యార్థులకు స్నాక్స్ అందించేందుకు తోడ్పాటు



హెచ్ఎంకు నగదు అందజేస్తున్న పృథ్వీధర్‌రెడ్డి

ఆత్మకూర్(ఎస్) : తండ్రి జ్ఞాపకార్థం 10వ తరగతి చదివే విద్యార్థులకు ఉదయం, సాయంత్రం స్నాక్స్ అందించేందుకు ముందుకు వచ్చారు మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ పృథ్వీధర్. మండల కేంద్రానికి చెందిన తంగెళ్ల సంజీవరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఆయన జ్ఞాపకార్థం కుమారుడు పృథ్వీధర్ రెడ్డి తాను విద్యనభ్యసించిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉదయం, సాయంత్రం స్నాక్స్ ఏర్పాటుకు ఆర్థికసాయం అందజేశారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్‌కుమార్‌కు రూ.5000 అందించారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు తంగెళ్ల లక్ష్మీకాంతరెడ్డి, జలగం మల్లేష్, పందిరి మాధవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీనియర్లను విస్మరించొద్దు

అర్వపల్లి : ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు చోటు కల్పించకపోవడం శోచనీయమని పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులను కమిటీలలో సభ్యులుగా చేర్చడం తగదని పేర్కొన్నారు.